www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 7 ఆగస్టు 2025

అన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - రాయచోటి

పట్టణంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో రోజు యాత్రికుల సౌకర్యార్థం నిత్య అన్నదానం జరుగుతున్నందున కర్ణాటక రాష్ట్రం ఫుడ్ మినిస్టర్ కె.హెచ్. మునియప్ప, నాగరత్నమ్మ, వారి కుటుంబ సభ్యులు, శాశ్వత అన్నదానం పథకం కింద రూ.లక్ష దేవస్థాన కార్యనిర్వహణాధికారి డివి రమణారెడ్డికి బుధవారం అందజేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి రూ.లక్ష శాశ్వత అన్నదాన రసీదు కూడా అందజేశారు. దేవస్థాన అర్చక స్వాములు వారి పేరు మీద అర్చనలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారని ఆలయ కార్యనిర్వాహణాధికారి తెలియజేశారు.

విరాళాన్ని అందజేస్తున్న కర్ణాటక దాతలు

గుట్టుగా గుట్టకు ఎసరు..!

- గుట్టను చదును చేసి అనంతరం ఆక్రమణ
- పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన వైనం
- ఊరుమ్మడి భూమిపై ఒకే కుటుంబానికి అధికారం
- ఇది ఓ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి చేతివాటం..?

చదును చేసి ఆక్రమించిన ఊరుమ్మడి భూమి

ప్రజాశక్తి-పీలేరు

ప్రస్తుతం ఆయన జిల్లా స్థాయి ఓ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి. తరతరాలుగా పల్లె వాసులు తమ పశువులు మేపుకునే ఊరుమ్మడి ఆస్తి అయిన ఓ గుట్ట (మేతబీడు పోరంబోకు)పై అతను కన్నేశాడు. అది ఓ జాతీయ రహదారికి దగ్గరగా ఉండడంతో భవిష్యత్తులో దాని విలువ ఎంతో పెరిగే అవకాశముందని గ్రహించాడు. రెవెన్యూ చట్టాల్లోని లొసుగులు వెతికిపట్టి, తనకు తెలిసిన మార్గాల్లో ఆ భూమిపై హక్కు సాధించాలన్న కృతనిశ్చయానికి వచ్చాడు. తన కుటుంబ సభ్యుల పేరిట డికెటి పట్టాలు కూడా పొందాడు. ప్రజల ఫిర్యాదుతో రెవెన్యూ అధికారులు ఆ పట్టాలను రద్దు చేశారు. తిరిగి గత ప్రభుత్వ అనుమతులతో మేతబీడు పోరంబోకు భూమిని జిల్లా కలెక్టర్ ద్వారా స్వాధీనం చేసుకున్నాడు. తనకిక అడ్డులేదు, ఎవరూ అడ్డు రారన్న ధీమాతో ఇటీవల గుట్ట రూపు రేఖలు మార్చి, చదును చేసే పనులకు శ్రీకారం చుట్టాడు.

మండలంలోని ముడుపులవేముల పంచాయతీ, చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిలోని పొంతలచెరువు విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా, హంద్రీ-నీవా కాలువకు ఆనుకుని సర్వే నెంబర్ 1219, 1220ల్లో సుమారు 30 ఎకరాల విస్తీర్ణంతో ఓ గుట్ట ఉంది. అది సర్కారు సర్వాంగస్వర్లంలో పచ్చదనం కప్పుకు ఉండడంతో దానికి దగ్గరగా ఉన్న పొంతలచెరువు, ఆవులవారిపల్లె, కృష్ణారెడ్డిగారిపల్లె, విద్యానగర్ ఇతరత్రా గ్రామాల ప్రజలు తమ పూర్వీకుల కాలం నుంచి కూడా అక్కడ పశువులను మేపుకునేవారు. అలాంటి ఆ గుట్టపై ఆవులవారిపల్లెకు చెందిన ఓ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి ఆశలు పెంచుకున్నాడు. అదేతడవుగా తన కుటుంబానికే చెందిన వ్యక్తుల పేర్లపై డికెటి పట్టాలు కూడా తీసుకున్నాడు. పట్టాదారు పాసుపుస్తకాలు పొంది, ఆన్‌లైన్‌లో 1బి అడంగల్‌లోనూ తమ పేర్లు నమోదు చేయించుకున్నాడు. ప్రజల ఫిర్యాదుతో గతంలో ఓసారి రెవెన్యూ అధికారులు ఆ పట్టాలు రద్దు చేశారు. గత ప్రభుత్వంలో అతను చక్రం తిప్పి 2023 డిసెంబర్ 29న ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకురావడంతో, 2024 జనవరి 6న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డికెటి పట్టాదారులకు భూమి స్వాధీనం చేశారు. గ్రామస్తులందరూ పశువులు మేపుకునే గుట్టకు పట్టాలు ఇవ్వడంపై పలు విమర్శలు వస్తున్నాయి. అంతే కాకుండా గ్రామస్తులు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మూగ జీవాల మేతకు ఉపయోగపడుతున్న గుట్టను ధ్వంసం చేస్తుండడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పనులు ఆపి విచారణ చేపడతాం

గుట్ట చదును చేసే పనులను ఆపమని తమ సిబ్బంది ద్వారా వారిని ఆదేశించాం. వారికున్న పట్టాలపై విచారణ చేయిస్తున్నాం. అనంతరం పూర్తి నివేదికను కలెక్టరుకు అందజేస్తాం. కలెక్టర్ నుంచి తదుపరి వచ్చే ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.

- శివకుమార్, తహశీల్దారు, పీలేరు.

నాన్నా, అక్కా క్షమించండి

- చదవలేక పోతున్నా..
- అమ్మ దగ్గరికి వెళ్లిపోతున్నా..
- లేఖ రాసి బిటెక్ విద్యార్థిని ఆత్మహత్య

ఆత్మహత్య చేసుకున్న శ్రావణి


Sorry akka, prasu, Daddy nenu midho first chepalsina mataa. I don't know when will you find this letter meru chusesariki nenu mi dagara undanu emo I love u akka I love you prasu. Amma unna kuda nanni me laga chuskoledhu emo. promise ga chepthunna meru edharu naku inko Amma. kovvu patti nenu eepani cheyledhu malli navalla meru evari dagara mattalu padakudadhu Ani chesthuna. nani penchadam, chuskodame ekkuva malli na valla meru thalla dinchukokudadhu. Amma dagariki velli sorry chepi edisthe kani naku manashanti ledhu akka. nenu baga chadhukoni manchi job cheyalli ani enno kallalu kanavu akka sorry akka navalla avvadam guilty tho. Chadhuvthunapudu meru edusthunaru rasthunapu nenu edusthunna. challa miss ayitha akka mimal nenu. ekuva alochinchakandi na gurinchi endhuku chesindi em jarigindhi anni naku edhi thappa vere option kanipinchadam ledhu. Health sariga chuskondi meru, Thankyou daddy nani namimandhuki bayatavallu mi gurinchi thappu ga anukovachu kani meru navalla matallu padakudadhu Ane ee pani chesthuna Sorry daddy. nani thalachukunapudu navvu ravali me faces lo edchadu plss Akka. nenu ella unano chepu ni dress ee veskunna? Bye akka. Bye prasu.

శ్రావణి రాసిన సూసైడ్ నోట్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

నాన్నా, అక్క క్షమించండి.. మీరనుకున్నంత స్థాయిలో చదవలేక పోతున్నా, అమ్మ దగ్గరికి వెళ్లిపోతున్నా అంటూ బిటెక్ విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన బుధవారం మదనపల్లె పట్టణంలో వెలుగుచూసింది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు.. పట్టణంలోని రామారావు కాలనీకి చెందిన సుధాకర్‌రెడ్డి, సుగుణ దంపతులకు ముగ్గురు కుమార్తెలు అశ్విని, ప్రసన్న, రెడ్డి శ్రావణి ఉన్నారు. సుగుణ మూడేళ్ల క్రితం చనిపోవడంతో తండ్రి సుధాకర్‌రెడ్డి అన్నీ తానై చేనేత మగ్గాల పని చేసుకుంటూ ముగ్గురు ఆడపిల్లల్ని పోషించుకుంటున్నాడు. పెద్ద కుమార్తె అశ్వినికి వివాహం చేశాడు. రెండవ కుమార్తె ప్రసన్న డిగ్రీ వరకు చదివి ఇంటిపట్టునే ఉంటోంది. మూడో కుమార్తె రెడ్డిశ్రావణి(19) పులివెందుల జెఎన్‌టియు కళాశాలలో బిటెక్ రెండో సంవత్సరం చదువుతోంది. శ్రావణిని శనివారం పండుగ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మూడు రోజుల క్రితం కళాశాలకు వెళ్లి ఇంటికి తీసుకొచ్చాడు. ఈ క్రమంలో చదువు ఒత్తిడిని భరించలేని రెడ్డి శ్రావణి తనపై నాన్న, అక్క పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేస్తానేమోనని తనలో తానే కుంగిపోయి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ మేరకు సూసైడ్ నోట్ రాసి 4వ తేదీ రాత్రి ఓసారి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి విరమించుకుంది. అయినా తనలో చనిపోవాలని ఆలోచన పెరిగిపోవడంతో 5వ తేదీ మంగళవారం అర్ధరాత్రి నాన్న, అక్క గాఢనిద్రలో ఉన్న సమయంలో తన గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఉదయాన్నే నిద్ర లేచిన తండ్రి సుధాకర్‌రెడ్డి కుమార్తె ఉరికి వేలాడుతుండటాన్ని చూసి కుప్పకూలిపోయాడు. గట్టిగా కేకలు వేస్తూ, మరో కుమార్తె ప్రసన్నతో కలిసి ఆర్తనాదాలు చేశారు. స్థానికులు గుమికూడి ఎంతపని చేశావు శ్రావణి అంటూ నిట్టూర్చారు. సమాచారం అందుకున్న రెండో పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి మృతురాలు రాసిన సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హార్సిలీహిల్స్‌లో సుందరీకరణ పనులు : కలెక్టర్

బ్రీజోరా హోటల్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఆంధ్ర ఊటీ హార్సిలీహిల్స్‌లో పలు సుందరీకరణ పనులను చేపడుతున్నట్లు కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. బుధవారం మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌లో పలు సుందరీకరణ పనులలో భాగంగా వెల్కమ్ టు హార్సిలీహిల్స్ బోర్డును, హరిత హోటల్ ఎదురుగా ఉన్న కూడలిలో వాటర్ ఫౌంటెన్‌ను, రెవెన్యూ శాఖ సహకారంతో హోటల్ బ్రీజోరా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌లోని ప్రధాన కూడళ్లలోని పలు సుందరీకరణ చేసిన పనులను పరిశీలించారు. పర్యాటకులను ఆకర్షించేందుకు వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతోందని పేర్కొన్నారు. పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య పనులకు సంబంధించి ఏజెన్సీల ద్వారా కొత్తగా కార్మికులను త్వరలో ఏర్పాటు చేసే విధంగా చూస్తామన్నారు. పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెక్యూరిటీ గార్డులను నియమిస్తామని తెలిపారు. పర్యాటక కేంద్రంలో మద్యం, మత్తు పదార్థాలు సేవించి, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం పర్యాటకులకు ఇబ్బందులు కలగచేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యాటకులకు భద్రత కల్పించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ పర్యటనలో గాలి బండ వద్ద ఏర్పాటు చేసిన ఐలవ్‌యు హార్సిలీహిల్స్ బోర్డు, స్థూపాన్ని ఆధునీకరణ పనులను, జిడ్డు కృష్ణమూర్తి కూడలి, వివేకానంద విగ్రహాలకు ఏర్పాటు చేసిన గ్రిల్స్‌ను పరిశీలించారు. అనంతరం అధికారులకు పర్యాటకులను ఆకర్షించేందుకు, పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్, తహశీల్దార్ భావజాన్, ఎంపిడిఒ కృష్ణవేణి, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పులివెందులలో ఉద్రిక్తత

- ఎన్నికల ప్రచారంలో గొడవ
- వైసిపి నాయకులపై టిడిపి వర్గీయులు దాడి
- ఎమ్మెల్సీ రమేష్‌కు విరిగిన చేయి
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన డిఐజి, ఎస్‌పి

దాడిలో ధ్వంసమైన ఎస్కార్ట్ వాహన అద్దాలు

గాయపడ్డ రామలింగారెడ్డి

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

పులివెందుల జడ్‌పిటిసి ఉపఎన్నిక ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ నెల ఐదున నామినేషన్ల ఉప సంహరణ ముగిసిన అనంతరం ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కింది. పులివెందుల స్థానాన్ని ఎలాగైనా గెలవాలనే లక్ష్యంలో భాగంగా టిడిపి, వైసిపి హోరాహోరీ ఎన్నికల పోరు సాగిస్తున్నాయి. బుధవారం నల్గొండువారిపల్లికి ఎన్నికల ప్రచారానికి వెళ్లిన వైసిపి ఎమ్మెల్సీ రమేష్ కుమార్ యాదవ్, వైసిపి నాయకుడు వేల్పుల రామలింగారెడ్డిపై దాడి చేయడం భయాందోళనకు గురిచేస్తోంది. నల్లగొండువారిపల్లిలో రమేష్, రామలింగారెడ్డి తమ బంధువులతో మాట్లాడడానికి వెళ్లారు దాదాపు 10 వాహనాలలో వచ్చి టిడిపి మూకలు కర్రలు, ఇనుప రాడ్లతో దాడి చేయడంతో పాటు వాహనాలను ధ్వంసం చేసి పెట్రోలు పోసి దగ్ధం చేయడానికి ప్రయత్నించారు. స్థానికులు అడ్డుకోవడంతో ప్రాణాలతో బయటపడ్డామని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తెలిపారు. గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేశారు. విషయం తెలుసుకున్న కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్.అవినాష్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకొని పరామర్శించారు.

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించండి : ఎంపీ

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలని కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్.అవినాష్‌రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి, సతీష్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు డిఎస్‌పికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని అలాంటి చోట గొడవలు సష్టిస్తున్నారని పేర్కొన్నారు. స్వతంత్ర అభ్యర్థిపై దాడి చేసినవారిని ఇంతవరకు అరెస్టు చేయలేదన్నారు.

ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తాం : డిఐజి

జడ్‌పిటిసి ఉప ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని కర్నూల్ డిఐజి కోయా ప్రవీణ్ తెలిపారు. బుధవారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా ఉండడం కోసం జిల్లా సరిహద్దులలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల ప్రచారాలను నిర్ణయించిన ప్రాంతాలలోనే నిర్వహించాలని ఇరువు పార్టీ నాయకులను కోరారు. అలా కాకుండా వారికి ఇష్టం వచ్చినట్లు ప్రచారాలు చేస్తే ఇలాంటి ఘటనలు జరిగే ప్రమాదం ఉందన్నారు. పోలీసుల భద్రత ఉండడం వల్లే ధన పాలన నష్టం జరగకుండా కాపాడగలిగామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం కోసం రౌడీషీటర్‌లను, ట్రబుల్ మెన్స్ లను గుర్తించి వారిపై బైండోర్ కేస్ నమోదు చేశామన్నారు. సబ్ డివిజన్, జిల్లా నుంచి ప్రత్యేక బందాలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఎస్‌పి అశోక్ కుమార్, డిఎస్‌పి మురళీ నాయక్ పాల్గొన్నారు.

డిఎస్‌పి మురళీకి వినతిపత్రం అందిస్తున్న వైసిపి నాయకులు, గాయపడిన ఎమ్మెల్సీ రమేష్

కావాలనే గొడవలు సృష్టిస్తున్నారు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్ : కావాలనే వైసిపి వారు రెచ్చగొడుతూ గొడవలు సృష్టిస్తున్నారని పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బిటెక్ రవి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు బుధవారం మధ్యాహ్నం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసి న మీడియా సమావేశంలో మాట్లాడుతూ సొంత మీడియా ఉందని అబద్దాన్ని నిజం చేయాలని చూస్తున్నారని తెలిపారు. వైసిపికి కనంపల్లె, కొత్తపల్లి, తమకు నల్లగొడువారిపల్లెలో ప్రచారం చేసుకునేందుకు అనుమతి ఇచ్చారని చెప్పారు. వేల్పుల రాము, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, మరి కొందరు కలిసి తమ పార్టీ ఏజెంట్ల వద్దకు వచ్చి ప్రలోభాలకు గురిచేసి ఒత్తిడి తెచ్చారని వెల్లడించారు. తమకు ఫోన్ రావడంతో సంఘటనా స్థలానికి వెళ్లామని ఆ సమయంలో ఒకరిపై నొకరు దాడి చేస్తున్నారని చెప్పారు. వైసిపి వారే అనుమతి లేని గ్రామానికి వెళ్లి గొడవ చేశారని పేర్కొన్నారు. ఈ క్రమంలో పరస్పర దాడుల నేపథ్యంలో ఇరు గ్రూపులకు చెందిన వారికి గాయాలయ్యాయని తెలిపారు. తమ పార్టీ కార్యకర్తను కులం పేరుతో దూషించారని, అప్పుడే గొడవ ప్రారంభమైందన్నారు. మా పార్టీ నాయకులు ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించాలని చూస్తుంటే అవతలి వారు కావాలని రెచ్చగొడుతున్నారని వారు పేర్కొన్నారు వైసిపి నాయకులు ఎన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసినా ఫలితం మాత్రం కూటమి అభ్యర్థి విజయం సాధిస్తారని దీమా వ్యక్తం చేశారు.

మీడియాతో మాట్లాడుతున్న బిటెక్ రవి

మదనపల్లె సిఐలు బదిలీ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్: మదనపల్లె పట్టణ సిఐలను బదిలీ చేస్తూ బుధవారం కర్నూలు రేంజ్ డిఐజి కోయా ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఒకటో పట్టణ సిఐగా ఎరిసావల్లి ఇటీవల సస్పెండ్ కావడంతో కొండాపురంలో పనిచేస్తున్న సిఐ మహ్మద్ రఫీని ఇక్కడికి బదిలీ చేశారు. రెండో పట్టణ సిఐ రామచంద్ర బదిలీ కాగా ఆయన స్థానంలో ఎస్‌బి-3లో ఉన్న రాజారెడ్డిని బదిలీ చేశారు.

వైజ్ఞానిక ప్రదర్శనకు హాజరుకండి : డిఇఒ

ప్రజాశక్తి - రాయచోటి: గురువారం నిర్వహించనున్న డివిజనల్ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొనాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యా డైరెక్టర్ విజయరామరాజు ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలోని మూడు డివిజన్ లలో ఇన్‌స్పైర్ మనాక్ అవార్డు నామినేషన్ల అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. రాయచోటిలోని డైట్, మదనపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాజంపేటలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. శిక్షణలో ఇన్‌స్పైర్ మనాక్ అవార్డుల కోసం విద్యార్థులు నామినేషన్లు సమర్పిం చేందుకు సంబంధించి ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు అన్ని యాజమాన్య లకు చెందిన ఒక్కొక్క పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయుడు ఓరియంటేషన్‌కు హాజరు కావాలన్నారు. కెజిబివి మోడల్, మున్సిపల్, వెల్ఫేర్, జిల్లా పరిషత్, ప్రభుత్వ, ప్రయివేటు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై దాడి అమానుషం

ప్రజాశక్తి - రాయచోటి: ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై టిడిపి గుండాలు దాడి చేయడం అమానుషమని వైసిపి రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి శిబ్యాల విజయభాస్కర్ అన్నారు. బుధవారం స్థానిక వైసిపి జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాజకీయం అంటే ప్రజా బలంతో గెలవాలే తప్ప దాడులు చేసి జనాలను భయభ్రాంతులకు గురి చేయకూడదని అన్నారు. కూటమి నాయకులు ప్రజలకు మేలు చేసి ఉంటే ఎందుకు భయపడుతున్నారని అన్నారు. ప్రజలకు మేలు చేయలేదు కాబట్టి దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బుజ్జి బాబు, శివశంకర్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న సబ్ కలెక్టర్ భావన

కలెక్టర్‌ను కలిసిన రాజంపేట సబ్ కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

రాజంపేట సబ్ డివిజన్ నూతన సబ్ కలెక్టర్‌గా నియమితులైన హెచ్.ఎస్.భావన బుధవారం ఉదయం కలెక్టర్ చామకూరి శ్రీధర్‌ను రాయచోటి కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్, రాజంపేట సబ్ కలెక్టర్ భావనని అభినందించారు. రాజంపేట డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

మున్సిపల్ కమిషనర్లు బదిలీ

- రాయచోటికి రవి, కమలాపురానికి ప్రహ్లాద్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు బదిలీ అయ్యారు. పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాయచోటి మున్సిపల్ కమిషనర్ ఎస్.వాసుబాబు నెల్లూరు మున్సిపల్ నగర పాలక సంస్థ టిపిఆర్‌ఒగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో రాయచోటి మున్సిపల్ కమిషనర్‌గా జి.రవిని నియమించింది. కమలాపురం మున్సిపల్ కమిషనర్‌గా కదిరి మున్సిపాలిటీలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బి.ప్రహ్లాద్ నియమితులయ్యారు. ప్రొద్దుటూరు మున్సిపల్ సహాయ కమిషనర్‌గా డి.కొండయ్యని నియమించారు.

కళాత్మక విద్యకు నూతన దశ

ప్రజాశక్తి - రాయచోటి

ఛాత్రోపాధ్యాయులు తమ పని అనుభవాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించిన బోధనోపకరణాలు, కళాత్మక వస్తువులు బోధనలో నూతనత్వానికి దోహదం చేస్తున్నాయని డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. బుధవారం డైట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనలో ఛాత్రోపాధ్యాయుల చేతుల్లో రూపుదిద్దుకున్న వివిధ రకాల బోధనోపకరణాలు, అలంకరణ సామగ్రిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఛాత్రోపాధ్యాయులు తమ పని అనుభవాన్ని కళాత్మక విద్యతో మిళితం చేసి రూపొందించిన ఈ వస్తువులు విద్యార్థుల బోధనలో కొత్తదనాన్ని తీసుకురావడమే కాకుండా, కఠినమైన పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునేలా చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. విద్యార్థుల్లో పాఠాల పట్ల ఆసక్తి కలిగించేందుకు, బోధనను జీవితాంతం గుర్తుండేలా చేసేందుకు ఉపాధ్యాయులు సృజనాత్మకతతో కూడిన పద్ధతులను ఉపయోగించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఉపాధ్యాయ శిక్షణలో భాగంగా మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంటున్నాయని తెలిపారు. కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు శివ భాస్కర్, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

బోధనోపకరణాలు, అలంకరణ సామగ్రిని ప్రదర్శిస్తున్న అధ్యాపకులు

ట్రాఫిక్ ఐలాండ్ ఏర్పాటుకు చర్యలు : మంత్రి

ప్రజాశక్తి-రాయచోటి

రాయచోటి-మదనపల్లి మధ్య రహదారిపై రహదారి ప్రమాదాల నివారణకు సంబంధించి జాతీయ రహదారి ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఎఐ) చైర్మన్ ఆర్.కె.సింగ్, రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అధికారులతో సమావేశమై బుధవారం చర్చించారు. ఈ సందర్భంగా రాయచోటి-మదనపల్లి మధ్య ప్రయాణం చేసే వాహనదారుల భద్రత దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత ప్రణాళికలో ఉన్న అండర్ పాస్ స్థానంలో ట్రాఫిక్ ఐలాండ్ ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రమాదాలను తగ్గించడంలో ట్రాఫిక్ ఐలాండ్‌లు కీలకంగా ఉంటాయని పేర్కొంటూ, అవసరమైన మార్పులు వెంటనే చేపట్టాలని సూచించారు. ఈ మేరకు తగిన ప్రణాళికను రూపొందించి త్వరితగతిన అమలు చేయాలనీ, ప్రజల ప్రయాణ భద్రతకు ఎలాంటి తడబాటు ఉండకూడదని మంత్రి స్పష్టం చేశారు.

ఎన్‌హెచ్‌ఎఐ అధికారులతో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

విద్యుత్ కొరత లేకుండా చూడాలి : 'నల్లారి'

సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిషోర్ కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-పీలేరు

వినియోగదారులకు మెరుగైన విద్యుత్‌ను అందించాలని ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని దొడ్డిపల్లి గ్రామంలో రూ.3.50 కోట్ల వ్యయంతో కొత్తగా నిర్మించిన 33 /11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ను పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. బుధవారం పీలేరు పట్టణ శివారులోని కొత్తపేట నుంచి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు ద్విచక్ర వాహనాల భారీ ర్యాలీ, భాజా భజంత్రీలు, మేళ తాళాలు, బాణసంచా మధ్య పూలవర్షం కురిపిస్తూ ఎమ్మెల్యేకు జనం నీరాజనం పలికారు. ఈ కార్యక్రమం టిడిపి దొడ్డిపల్లి ఇన్చార్జ్ నారే సతీష్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కలికిరి మండలం, సి. బర్నేపల్లి దగ్గర ఒకటి, పీలేరు మండలం గూడరేవుపల్లి సమీపంలో మరొకటి, ప్రస్తుతం దొడ్డిపల్లిలో ఒకటి, వాల్మీకిపురం మండలం, సాకిరేవుపల్లి దగ్గర ఇంకో సబ్ స్టేషన్ ను ప్రారంభించామని అన్నారు. ఇవే కాకుండా గుర్రంకొండ మండలం, పసలవాండ్ల పల్లి, కలకడ మండలం, బాలయ్యగారిపల్లి దగ్గర మరో రెండు సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ వినియోగదారులకు, వ్యవసాయానికి విద్యుత్ కొరత, సమస్యలు లేకుండా చూడటానికే 33/11 కెవి సబ్ స్టేషన్లు ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే పీలేరు నియోజకవర్గంలో నాలుగు సబ్ స్టేషన్లు ప్రారంభించడం జరిగిందని, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో నియోజకవర్గాన్నీ అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించాలన్నదే తమ ధ్యేయమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చిందని, ఆగస్టు 15న శ్రీ శక్తి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, పసుపులేటి లక్ష్మీకర, కోటపల్లి శ్రీనాథ్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, ఇతర కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

వెంకటేష్ కొండ చుట్టూ ఏర్పాటు చేసిన కంచె

ప్రభుత్వ స్థలంలో కంచె ఏర్పాటు

- పట్టని అధికారులు

ప్రజాశక్తి-గాలివీడు

మండల పరిధిలోని వెలిగల్లు ప్రాజెక్టు ఎడమ వైపు కదిరి-రాయచోటి ప్రధాన రహదారిలో ప్రక్కనే వెంకటేష్ కొండ చుట్టూ గుర్తు తెలియని వ్యక్తులు కంచె ఏర్పాటు చేశారు. వెంకటేష్‌కొండగా పిలువబడే డికెటి కొండ ప్రభుత్వ స్థలం. ఈ స్థలంలో నవంబర్ 72లో 2017లో అప్పటి టిడిపి ప్రభుత్వం అధికారంలో 40 మంది పేదలకు ఇంటి స్థలాల కోసం పట్టాలు కూడా మంజూరు చేసి హద్దులు చూపడం మరిచారు. గత మూడు రోజుల నుంచి గుర్తు తెలియని వారు కొండపై ఉన్న చెట్లను తొలగించి చదును చేసి చుట్టూ హద్దులు నాటారు. డికెటి భూమికి చుట్టూ కంచె వేశారంటే రెవెన్యూ కార్యాలయంలో అవినీతి జరుగుతుందని లబ్ధిదారులు ఆరోపించారు. ప్రభుత్వ స్థలమని అని తెలిసి కూడా ఇతరులు వచ్చి కంచె వేస్తుంటే రెవెన్యూ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. వెంకటేష్ కొండ చుట్టూ కంచె వేసిన వారిపై చర్యలు తీసుకొని ఇంటి నిర్మాణానికి హద్దు చూపాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

పంట నమోదుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎఒ నాగమణి

పంట నమోదు తప్పనిసరి : ఎఒ

ప్రజాశక్తి-రామాపురం

పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగమణి పేర్కొన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లె, సరస్వతిపల్లి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట నమోదు చేసుకున్న రైతులకు ప్రభుత్వం నుంచి అందుతున్న అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయన్నారు. పంట నమోదు చేయించుకొని రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందవని తెలిపారు. గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాల వద్ద అర్జీలను నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు. రైతుల బ్యాంకు ఖాతా, ఎన్‌పిసిఐ లింక్ చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతు సేవా సిబ్బంది, మనోహర్, సాయికృష్ణ, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ అజంతుల్లా

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-వీరబల్లి

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రిన్సిపల్ అజంతుల్లా పేర్కొన్నారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల, యాంటీ ర్యాగింగ్, సైబర్, క్రైమ్, అంశాల నిర్మూలనపై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ అజంతుల్లా, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రఘురామయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు యువత జీవితం నాశనం అవుతుందని అన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని వారి జీవితంలో బాగా స్థిరపడటానికి వారి చదువులపై దృష్టి పెట్టాలని సూచించారు. కళాశాలలో ర్యాగింగ్ అనేది నిషేధమని చెప్పారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనభ్యసించాలని ప్రతి విద్యార్థి సోదరభావంతో మెలగాలని అన్నారు. కార్యక్రమంలో మరో ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్, అధ్యాపకులు శ్యామ్ సుందర్ రెడ్డి, చంద్రశేఖర్, అరుణమ్మ, చంద్రశేఖర్ రెడ్డి, రాజు, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

కేకు కట్ చేస్తున్న ప్రిన్సిపల్ వెంకటరెడ్డి

ఘనంగా వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-మదనపల్లె

వెంకటరెడ్డి సిద్దార్థ విద్యాసంస్థల ప్రిన్సిపల్ వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదనపల్లెలోని సిద్దార్థ జూనియర్ కాలేజీలో సిబ్బంది, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని వేడుకలను వైభవంగా నిర్వహించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారు, విద్యారంగంలో ఆయ న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. కార్యక్రమంలో రమణారెడ్డి, ప్రసాద్, శ్రీరాములు పాల్గొన్నారు.

ఫోక్సో చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - మైదుకూరు రూరల్

ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో పోలీసులు స్థానిక సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా ఎస్ఐ సుబ్బారావు మాట్లాడుతూ సమాజంలో బాలికలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిపై చట్టపరమైన చర్యల గురించి వివరించారు. పోక్సో చట్టం ద్వారా పిల్లలకు లైంగిక వేధింపుల నుండి ఎలా రక్షణ లభిస్తుందో, గృహ హింసకు గురైన మహిళలు ఎలాంటి సహాయం పొందవచ్చో స్పష్టం చేశారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. భయపడవద్దని తెలిపారు.ఎవరైన అసభ్యకరంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్ళాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థినులు అడిగిన ప్రశ్నలకు ఎస్ఐ సుబ్బారావు సమాధానాలు ఇచ్చి వారిలో భద్రతపై మరింత నమ్మకం కలిగించారు. కార్యక్రమం బాలికలలో ఆత్మవిశ్వాసం, తమ హక్కుల పట్ల అవగాహన పెంచడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-కలికిరి

ప్రభుత్వం అందించే వైద్య సేవలను పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో నూతనంగా ఆరు కోట్ల రూపాయలతో నిర్మించిన పట్టణంలోని 30పడకల మాతా శిశు సంరక్షణ భవన సముదాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కలికిరి ప్రభుత్వ ఆస్పత్రి స్థాయిని 100 పడకల స్థాయికి ఉన్నతీకరించడానికి ముఖ్యమంత్రితో మాట్లాడి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. టిబి ముక్త్ భారత్ సెల్ఫీ పాయింట్‌ను ప్రారంభించి, పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. గతంలో టి.బి రోగులకు పౌష్టికాహారం కోసం రూ.500 ఉండగా కూటమి ప్రభుత్వం రూ.1000లు చేసిందని అన్నారు. డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుచు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రజల అవసరాలు దృష్టిలో ఉంచుకుని డయాలసిస్ కేంద్రం కొరకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. కలికిరి సిహెచ్‌సి అభివృద్ధి కమిటీ సభ్యులు, విశ్రాంత డిఎంహెచ్ఒ డాక్టర్ వెంకటరమణ రెడ్డి మాట్లాడుచు కలికిరి ప్రభుత్వ ఆస్పత్రిలో ఇప్పటి వరకు ఆరుగురికి స్టేమి ఇంజక్షన్లతో వారి ప్రాణాలు కాపాడామని అన్నారు. ఎవరికైనా ఏ సమయం లో అయినా గుండె నొప్పి, ఛాతిలో నొప్పి, శరీరం చమటలు పట్టడం, ఎడమచేయి నొప్పి ఉండుట వంటి లక్షణాలు ఉంటే గుండెనొప్పి అని అనుమానపడి గోల్డెన్ అవర్‌లోనే ఇక్కడకు తీసుకుని వస్తే వారి ప్రాణాలు కాపాడే అవకాశం ఉండన్నారు. ప్రజలు ఏ సమయం లోనైనా ఆస్పత్రికి వచ్చి సేవలు ఉచితంగా పొందవచ్చని తెలిపారు. కార్యక్రమం లో కలికిరి సింగల్ విండో ప్రెసిడెంట్ నల్లారి చంద్రకుమార్ రెడ్డి, కలికిరి మాజీ సర్పంచ్ నల్లారి లక్ష్మీకర్ రెడఎంసి చైర్మన్ మాలతి, హెచ్‌డిఎస్ కమిటీ సభ్యులు డాక్టర్ టి.వెంకటరమణరెడ్డి, అస్లాం బాషా, గీత, కలికిరి పంచాయతీ యువ నాయకులు రెడ్డివారి యోగేష్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు నిజాముద్దీన్, వైద్యులు డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ సిమ్రాన్, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ ఆశాలత, డాక్టర్ శశి,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, టి.బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి, ప్రభాకర్, భూపతి, రిహనా, రేడియో గ్రాపర్ రమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టిబి ముక్త్‌భారత్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

రామాపురం : తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తున్న సూపర్‌వైజర్ సుజాత

ప్రజాశక్తి-రామాపురం

అప్పుడే పుట్టిన శిశువుకు గంటలోపు తల్లి ముర్రుపాలు పట్టించడం వల్ల బిడ్డ, తల్లి ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుజాత, ఎంఎల్‌హెచ్‌పి ప్రవీణ పేర్కొన్నారు. మండలంలోని చిట్లూరు సెక్టార్ కుమ్మరపల్లి అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టించడం వల్ల బిడ్డ పెరుగుదలతో పాటు వ్యాధి నిరోధక శక్తి పుష్కలంగా లభిస్తుందన్నారు. తల్లికి రొమ్ము కేన్సర్ వ్యాధులు రాకుండా నివారించుకోవచ్చని అన్నారు. గర్భం దాల్చినపుడు నుంచి రక్తహీనత బారిన పడకుండా గర్భిణులు పౌష్టికాహారం గుడ్డు, పాలు, చిక్కీలు అందిస్తారని అన్నారు. ఆరోగ్య కార్యకర్తలు క్రమం తప్పకుండా టీకాలు అందిస్తుంటారని, గర్భిణుగా ఉన్నప్పుడు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ప్రసవ సమయంలో ఎలాంటి ఇబ్బందులు సుఖప్రసవం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త ఉమాదేవి అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.**గాలివీడు :** తల్లి పాల వల్ల శిశువు ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శారదమ్మ పేర్కొన్నారు. గోరాన్ చెరువు పంచాయతీ కుమ్మరపల్లి అంగన్వాడీసెంటర్‌లో తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. తల్లులు, పిల్లల సమావేశం ఏర్పాటు చేసి తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఆ పల్లెలోని పురవీధులలో ప్రచారం నిర్వహించారు. ముర్రు పాల గురించి తల్లులకు ముర్రు పాలు వలన కలుగు లాభాలు గురించి వివరించారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలంటే పాలు పిల్లలకి ఇవ్వడం ద్వారానే ఆరోగ్యంగా ఎదుగుతారని ఎర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సోనీ అంగన్వాడీ కార్యకర్త, ఆయా, పలువురు తల్లులు పిల్లలు పాల్గొన్నారు. **చిన్నమండెం :** మండల పరిధిలోని మల్లూరు గ్రామంలో మల్లూరు అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అప్పుడే పుట్టిన శిశువుకు అందించడం అమృతంలో సమానమని మాతా శిశు సంక్షేమ శాఖ ఐసిడి స్ సూపర్వైజర్ పవనకుమారి పేర్కొన్నారు. అలాగేశిశువు జన్మించిన గంటలోపు తల్లి నుంచి ముర్రుపాలు పట్టించడం వల్ల శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పుష్కలంగా వస్తుందన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు ఎఎన్‌ఎం, అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

గాలివీడులో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీ సిబ్బంది

సూపర్ సిక్స్ పేరుతో నిలువునా మోసం : వైసిపి

ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరుతో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని వైసిపి నాయకులు పేర్కొన్నారు. మండలంలోని గోపిదిన్నె పరసోపు పంచాయతీలలో బుధవారం బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి క్యూఆర్ కోడ్‌తో ఉన్న కర పత్రాలను పంపిణీ చేశారు. వైయస్ జగన్ పాలనలో అభివృద్ధి సంక్షేమం జోడెద్దుల బండిలా పరుగులు పెట్టిందని ఇప్పుడు కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి ఊసే లేదని అన్నారు. జగన్ పాలనలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కృషితో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేసి చెరగని ముద్ర వేసుకున్నారు. ప్రతి గ్రామానికి తాగునీరు, సిసిరోడ్డు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు ప్రాధాన్యత కల్పించారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పైన కావస్తున్నా ఇక్కడ ఎలాంటి అభివృద్ధి సంక్షేమం కానరాలేదన్నారు. ఎప్పుడు టీవీలలో పత్రికలలో గొప్పలు చెప్పుకోవడాలే తప్ప ఆచరణలో శూన్యం ఎద్దేవ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ చౌడేశ్వర్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సర్పంచులు ఎంపిటిసి సభ్యులు నాయకులు శ్రీనివాసులు, వైస్ ఎంపిపి కరీం, కోటిరెడ్డి, కిషోంరెడ్డి, నారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి గురువిరెడ్డి, ఆనందరెడ్డి, రామ్మూర్తి, తాళ్ల చంద్రశేఖర్, పద్మనాభరెడ్డి, మధు, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సింగిల్ విండో సొసైటీ సిఇఒకు సన్మానం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

సహకార సొసైటీలో 2024-25 ఏడాదికి సంబంధించి రైతులకు ఉత్తమ సేవలు అందించిన మదనపల్లె సింగిల్ విండో సొసైటీ సిఇఒ కరుణాకర్‌రెడ్డికి ప్రభుత్వం బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డును ప్రకటించింది. బుధవారం మదనపల్లె సింగిల్ విండో సొసైటీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాక కార్యదర్శి రాటకొండ మధుబాబు, మదనపల్లె ఆర్‌టిసి 1, 2 డిపోల ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి, రాటకొండ సోమశేఖర్, రాజంపేట పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పూల మురళి, పెరవలి మధు, నాగేంద్ర, ప్రవీణ్ రాయల్, మహేష్, జగదీష్ తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సహకార సొసైటీ ద్వారా రైతుల సంక్షేమానికి సిఇఒ కరుణాకర్‌రెడ్డి విశేషమైన కృషి చేస్తున్నారన్నారు. సొసైటీ ద్వారా రైతులకు విరివిగా సబ్సిడీ రుణాలు అందించడంలో ఆయన ప్రత్యేక చొరవ చూపుతున్నారని అన్నారు. ఉత్తమ పనితీరుకు అవార్డుకు ఆయనను ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని అవార్డులు కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కరుణాకర్ రెడ్డి మాటాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించి, రైతులకు నిస్వార్ధమైన సేవలు అందించానన్నారు. పనిలో నిబద్ధత, నిజాయితీ ఉంటే అవార్డులు వాటంతటవే వరిస్తాయని స్పష్టం చేశారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, రైతులకు ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనను సన్మానించిన టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కరుణాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

'వెలుగు'లో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని వెలుగు సంస్థలో ప్రభుత్వ సహకారంతో, మెడికల్ ఆఫీసర్ దివ్య 104 ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వెలుగు చిన్నారులకు, వృద్ధులకు ఉచిత వైద్య సేవలను అందించారు. రక్త పరీక్షలు, షుగర్, బిసి, సాధారణ పరీక్షలు చేసి అవసరమైన సలహాలు, సూచనలతో పాటు మందులను అందజేశారు. ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.లోకనాథం మాట్లాడుతూ 70 ఏళ్ల పైబడి రేషన్ కార్డు ఉన్న వృద్ధులకు ఆయుష్మాన్ భవ కార్డు ద్వారా దాదాపు 250 వ్యాధులకు రూ.5 నుండి రూ.10 లక్షల వరకు ఆరోగ్య ఇన్సూరెన్స్‌తో చికిత్స అందుతుందని తెలిపారు. కేన్సర్ వ్యాధిగ్రస్తులను బెంగుళూరు, చెన్నైలోని ఆస్పత్రులకు సిఫారస్ చేస్తామన్నారు. కార్యక్రమంలో డిఇఒ ఉషారాణి, 104 ఆపరేషన్ ఎగ్జిక్యూటర్ ప్రవీణ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాయిగణేష్, ఆశావర్కర్లు, వెలుగు కార్యదర్శి ఎం.ఉదయ్ మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపల్ లీనాకుమారి, సోషల్ వర్కర్ గీత, వార్డెన్ స్వీటీ, వెలుగు సిబ్బంది, చిన్నారులు, వృద్ధులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ లోకనాథం

కాంగ్రెస్ పాలనలోనే పులివెందుల అభివృద్ధి

ప్రజాశక్తి - వేంపల్లె : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి చెందిందని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి పేర్కొన్నారు. పులివెందుల జడ్‌పిటిసి ఉప ఎన్నిక సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని తులసిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12న పులివెందుల జడ్‌పిటిసి ఉపఎన్నిక జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ తరపున మొయిళ్ల శివకల్యాణ్‌రెడ్డి పోటీ చేస్తున్నారని, హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఉత్తమ నాయకత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధృవకుమార్ రెడ్డి, అభ్యర్థి మొయిళ్ల శివకల్యాణ్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, సిరాజుద్దీన్, గౌస్‌పీర్, రామకృష్ణ, సుబ్ర మణ్యం, వెంకటేష్, రామాంజనేయరెడ్డి, ఉత్తన్న, నాగరాజు, వేమయ్య, వేమా రాజా, రవి, రమణ, రెడ్డి, నరసింహం, హరిప్రసాద్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పాఠశాల ప్రహరీ పక్కన ఉన్న పేడదిబ్బలు

అపరిశభ్రంగా పాఠశాల ప్రహరీ

- దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-గాలివీడు

మండల కేంద్రం గాలివీడు సమీపంలోని వెలిగల్లులో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల చుట్టూ అపరిశుభ్రత నెలకొని ఉండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల ప్రహరీ చుట్టూ పేడ దిబ్బలు ఉండటంతో దుర్వాసన భరించలేకపోతున్నామని విద్యార్థులు చెబుతున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో భోజనం చేసేందుకు తీవ్ర అసౌకర్యంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేడదిబ్బలతో చెత్తా చెదారంతో ఉండటంతో దోమలు విజృంభిస్తున్నాయని వ్యాధుల బారిన పడకతప్పదని అంటున్నారు. అధికారులు వీటిపై దృష్టి పెట్టి పాఠశాల ముందు ఉన్న ఉన్న పేడ దిబ్బలను తొలగించాలని కోరుతున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వుల పత్రాన్ని చూపుతున్న వైఎస్‌ఆర్‌ఎస్‌యు నాయకులు

పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి

ప్రజాశక్తి-పీలేరు

విద్యాసంస్థల్లోకి మేనేజ్మెంట్ కమిటీ సభ్యులను, తల్లిదండ్రులను తప్ప మిగతా ఎవరినీ అనుమతించరాదంటూ పాఠశాల విద్యాశాఖ జారీచేసిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఈ నిర్ణయం ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ఉందని వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధికార పార్టీ ప్రతినిధి సుంకర చక్రధర్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు బయటికి రాకుండా విద్యార్థుల నోరునొక్కే ప్రయత్నమే ఇదని తెలిపారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా వ్యాపారాన్ని, అక్కడ జరిగే అనేక అన్యాయాలను విద్యార్థి సంఘాలు మీడియా ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ఘటనలు చాలా ఉన్నాయని చెప్పారు. ఇలాంటి ఉత్తర్వుల ద్వారా ఇక నుంచి కార్పొరేట్, ప్రయివేట్ వ్యాపారం అన్యాయాలను బయటికి తీసే అవకాశం లేకుండా పోతుందని, ఈ ఉత్తర్వులు అప్రజాస్వామయమని, స్వేచ్ఛను హరించే విధంగా ఉందని తెలిపారు. పాఠశాలల్లో ప్రజాస్వామ్య హక్కులు ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, పాఠశాల విద్యాశాఖ స్పందించి ఈ ఉత్తర్వులను రద్దు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యార్థి, యువజన సంఘాలతో కలిసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థివిభాగం పీలేరు నియోజకవర్గ అధ్యక్షుల లోకనాథం, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మూరె భువనేశ్వర్ రెడ్డి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి లోకనాథ్ రెడ్డి, రవిచంద్ర రెడ్డి, గుంపు రవి, మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అమ్మ పేరుతో ఒక మొక్క నాటి ప్రతీఒక్కరూ పర్యావరణ పరిరక్షణను కాపాడాలని మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ పర్యటనలో భాగంగా పొన్నీటిపాలెం పంచాయతీ, రామిరెడ్డిగారిపల్లిలో ముత్యాలమ్మ ఆలయం వద్ద బుధవారం బిజెపి గ్రామీణ అధ్యక్షులు తరిగొండ వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమానికి కిరణ్ కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక చెట్టు కొట్టే పరిస్థితి వచ్చినప్పుడు వంద మొక్కలను నాటితే గాని పర్యావరణం సమతుల్యతను కాపాడలేమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చెట్లు లేనందునే వాతావరణంలో మార్పులు జరిగి భూ కంపాలు, సునామీలు వస్తున్నాయన్నారు. మనం చెట్లను సంరక్షిస్తే మన జీవితాలను మార్చే శక్తి ఆ చెట్లకు ఉందన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న కొల్లేరు సరస్సును పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో ఫస్ట్ 'ఆదర్శ' విద్యార్థులు

ప్రజాశక్తి - ఖాజీపేట

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలకు విశేష స్పందన లభించింది. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలను ఎంపిడిఒ దివిజా సంపతి ప్రారంభించారు. మొదటి బహుమతిని ఆదర్శ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. రెండవ బహుమతి జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలకు దక్కింది. మూడవ బహుమతి రెయిన్‌బో విద్యార్థులు సాధించారని ఎంపిడిఒ తెలిపారు. వీరికి ఈనెల 15న బహుమతులు అందజేయనున్నట్లు ఆమె వివరించారు.

పెయింటర్స్ యూనియన్ అధ్యక్షుడిగా నాగేంద్ర

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు పెయింటర్స్ యూనియన్ అధ్యక్షుడిగా నాగేంద్రను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రొద్దుటూరు పెయింటర్ యూనియన్ ఐదవ సమావేశాన్ని బుధవారం వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నిర్వహించారు. వైస్ ప్రెసిడెంట్‌గా వి.వెంకటకృష్ణ, సెక్రటరీగా పి.ఏసోబు, జాయింట్ సెక్రటరీగా జిఎస్‌ఎం బాషా, ట్రెజరర్‌గా పి.సాంబయ్య, జాయింట్ ట్రెజరర్‌గా ఎం.చిన్నా, సలహాదారులుగా ఎం మత్తయ్య, వి.ప్రసాద్ రావు, కుండ బాలదాసు, దాసు, జి.శివప్రసాద్, రొక్కం సుబ్బరాయుడు, పి రవి, జె.మదన్, ఎస్‌సి రాజుద్దీన్, చంద్ర, జి.హరి నారాయణ, చంద్రారెడ్డి, బాషా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగేంద్ర, సెక్రెటరీ ఏసోబు మాట్లాడుతూ ప్రొద్దుటూరు పెయింటర్స్ అసోసియేషన్ అభివృద్ధికి సాయశక్తిలా కృషి చేస్తామన్నారు. పెయింటర్స్ అందరికీ ప్రభుత్వం తరపున ఉన్న అవకాశాలు అందేలా చూస్తామన్నారు. ఎలాంటి ఇబ్బందులకైనా యూనియన్ తరపున పోరాడుతామన్నారు. కార్యక్రమంలో పెయింటర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-కలకడ

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మండలంలో బుధవారం వేకువజామున జరిగింది. స్థానిక పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి.. కలికిరి మండలం మేడికుర్తికి చెందిన రెహమాన్(55) కలకడలోని తన బంధువుల ఇంటికి వచ్చినట్లు తెలిపారు.తన బంధువుల ఇంటి వద్ద నుండి చిత్తూరు- కర్నూలు జాతీయ రహదారిపై నడిచి వెళుతున్న క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొన్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో అబ్దుల్ రెహ్మాన్ అక్కడికి అక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ యజమాని రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబం పూర్తిగా రోడ్డున పడినట్లు స్థానికులు తెలిపారు. మృతుడి భార్య రెహనా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.